క్లుప్తంగా

అన్నకు తలకొరివి పెట్టిన చెల్లి



నల్లబెల్లి: అనారోగ్యంతో మృతి చెందిన అన్నకు చెల్లి తలకొరివి పెట్టిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన వర్కూరి ప్రమీల-సాంబయ్య దంపతులకు రాజు, శైలజ సంతానం. ప్రమీల-సాంబయ్య వారి పిల్లలు చిన్న వయస్సులో ఉన్నప్పుడే మృతి చెందారు. దీంతో అన్నాచెల్లెలు గ్రామంలోనే కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రాజు (35) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు.

నివాళి



వర్ధన్నపేట: మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోశాల వెంకన్న తల్లి రుక్కమ్మ (80) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా ఆమె మృతదేహానికి స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకన్నను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బోయినపెల్లి దేవేందర్‌రావు, నాయకులు అనిల్‌రావు, రాయపురం సాంబయ్య, శ్రీనివాస్ నాయక్, మహేందర్‌గౌడ్, చోటేమియా, కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, బుచ్చిరెడ్డి, తూళ్ల రవి, ఎద్దు సత్యనారాయణ తదితరులున్నారు.

నర్సంపేటలో..

నర్సంపేట: నర్సంపేటకు చెందిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవునూరి అంజయ్య తల్లి సోమలక్ష్మి, 21వ వార్డుకు చెందిన రిటైర్డ్ పోలీస్ అధికారి నాగెల్లి సారంగం గౌడ్ సతీమణి కనకలక్ష్మి, 11వ వార్డుకు చెందిన మార్త వీరస్వామి తల్లి నర్సమ్మ మంగళవారం మృతి చెందగా వారి నివాసాల వద్ద మృతదదేహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకూబ్‌రెడ్డి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ చిలువేరు రజని భారతి రమేశ్, మాజీ వార్డు మెంబర్లు గాజుల రమేశ్, వడ్డే కుమారస్వామి, సీనియర్ నాయకులు గంధం నరేందర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, తదితరులున్నారు.

అక్కల్‌చెడలో..

చెన్నారావుపేట: మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ నానమ్మ పోశమ్మ (90) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా ఆమె మృతదేహానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, సర్పంచ్ తూటి పావని, రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఉపసర్పంచ్ బానోతు వీరన్న, నాయకులు పల్లకొండ తిరుపతి, స్వామి, రవి, సురేశ్, కొంరయ్య, తదితరులున్నారు.

అంత్యక్రియలకు సాయం



గీసుకొండ: మండలంలోని కొనాయమాకుల గ్రామానికి చెందిన యాచకుడైన దివ్యాంగ వృద్ధుడు బొంత ఎల్లయ్య (65) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందగా ఆయన అంత్యక్రియల కోసం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ రూ.5 వేల సాయం అందించారు. లక్ష్మీనారాయణ అందించిన నగదును బాధిత కుటుంబానికి సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రామ్మూర్తి, ముల్క సత్యనారాయణ, బందారు నరేందర్, రామా కుమారస్వామి అందజేశారు.

ముమ్మరంగా శివాలయ పనులు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని పంచకూట మహాదేవ శివాలయ పునఃప్రతిష్ఠాపన పనులు ముమ్మరంగా సాగుతుండగా కమిటీ సభ్యులు, వేద పండితులు శర్మ నేతృత్వంలో మంగళవారం పరిశీలించారు. ప్రతిష్ఠాపన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి మాట్లాడారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, తోట రఘు, తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, కిషోర్, జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజా పాలన’ సభలకు సిద్ధం కండి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అంగోతు అరుణ

వర్ధన్నపేట: రేపటి (28వ తేదీ) నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన సభల నిర్వహణకు సిద్ధం కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంగోతు అరుణ కౌన్సిలర్లు, అధికారులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణపై మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ జోనా మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న వార్డు సభలకు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొనాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమ విధివిధానాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తోటకూరి రాజమణి, కొండేటి అనిత సత్యం, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



వర్ధన్నపేట : సదస్సులో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ జోనా

లబ్ధిదారుల ఎంపిక కోసం..

సంగెం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీల లబ్ధిదారులను ఎంపిక చేసేలా ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రామ పంచాయతీల్లో సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కాసర్ల రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ, ఏఓలు టీం లీడర్లుగా బృందం జనాభా ఆధారంగా గ్రామాల్లో 2 నుంచి 12 వరకు కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించనుందని పేర్కొన్నారు. ఈనెల 28న కృష్ణానగర్, గొల్లపల్లి, కొత్తగూడెం, పోచమ్మతండ, వీఆర్‌ఎన్ తండ, బాలునాయక్‌తండ, 29న బీకోజీనాయక్ తండ, ఎల్గూర్‌స్టేషన్, గాంధీనగర్, నర్సానగర్, వంజరపల్లి, పల్లారుగూడ, 30న లోహిత, సోమ్లతండ, గుంటూరుపల్లి, పెద్దతండ, జనవరి 2న కుంటపల్లి, రామచంద్రపురం, షాపూర్, తిమ్మాపూర్, 3న ఎల్గూర్‌రంగంపేట, కాపుల కనిపర్తి, 4న సంగెం, గవిచర్ల, ముమ్మడివరం, నార్లవాయి, 5న కాట్రపల్లి, ఆశాలపల్లి, చింతలపల్లి, 6న మొండ్రాయి, వెంకటాపూర్, తీగరాజుపల్లి, నల్లబెల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తారని వివరించారు. అర్హులు సభలను వినియోగించుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి దోహదం

నెక్కొండ: గ్రామ సభలు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సభల నిర్వహణ, పర్యవేక్షణ కోసం గ్రామాల వారీగా అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు.

పర్వతగిరి: ప్రజాపాలన సభల షెడ్యూల్‌ను ఎంపీడీఓ చక్రాల సంతోశ్‌కుమార్ వెల్లడించారు. ఈనెల 28న మాల్యతండా, భట్టుతండా, నారాయణపురం, రోళ్లకల్, శ్రీనగర్, మూడెత్తులండా, రావూరు, మోత్యతండా, 29న గుగులోతుతండా, తూర్పుతండా, సోమారం, గోరుగుట్టతండా, అనంతారం, గోపనపల్లి, బూరుగుమడ్ల, మంగ్యాతండా, 30న సీకేతండా, ఏబీతండా, దౌలత్‌నగర్, ఇస్లావత్‌తండా, కొంకపాక, జమాల్‌పురం, కల్లెడ, ముంజాలకుంటతండా, జనవరి 2న చింతనెక్కొండ, వడ్లకొండ, చౌటపల్లి, హట్యతండా, పెద్దతండా, దూపతండా, 3న ఏనుగల్, పర్వతగిరి, అన్నారం షరీఫ్ గ్రామాల్లో సభలు ఉంటాయని పేర్కొన్నారు.

గీసుకొండ: ఈనెల 28 నుంచి గ్రామ సభల్లో ప్రజల నుంచి దరఖాస్తులు, వినతులు స్వీకరిస్తామని ఎంపీడీవో వీరేశం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతీరోజు రెండు గ్రామాల్లో సభలు ఉంటాయని, రెండు టీంలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 28న కొనాయమాకుల, నందనాయక్‌తండా, గంగదేవిపల్లి, ఊకల్, 29న రాంపూర్, శాయంపేట, చంద్రయ్యపల్లి, హర్జ్యాతండా, 30న మచ్చాపూర్, అనంతారం, ఆరెపల్లి, ధర్మతండా, జనవరి 2న మరియపురం,, కొమ్మాల, విశ్వనాథపురం, సూర్యతండా, 3న మనుగొండ, బొడ్డుచింతలపెల్లి, 4న గీసుకొండ, 5న వంచనగిరి, 6న ఎలుకుర్తిలో సభలు ఉంటాయని వివరించారు.

దుగ్గొండి: ఈనెల 28న బొబ్బరోనిపల్లి, చంద్రయ్యపల్లి, బిక్కాజిపల్లి, కేశవాపురం, మదిర, రాజ్యాతండా, ముద్దునూరు, మైసంపల్లి, 29న శివాజీనగర్, స్వామిరావుపల్లి, గుడ్డెలుగులపల్లి, గుడిమహేశ్వర్, పీజీతండా, నారాయణతండా, దేశాయిపల్లి, రేబల్లె, 30న చలపర్తి, రేకంపల్లి, బంధంపల్లి, చాపలబండ, అడవిరంగాపురం, గిర్నిబావి, మందపల్లి, జనవరి 2న మల్లంపల్లి, గొల్లపల్లి, మర్రిపల్లి, పొనకల్, తొగర్రాయి, 3న నాచినపల్లి, తిమ్మంపేట, లక్ష్మీపురం, మహ్మదాపురం, 4న వెంకటాపురం, దుగ్గొండి గ్రామాల్లో ప్రజాపాలన సభలుంటాయని ఎంపీడీఓ కృష్ణప్రసాద్ తెలిపారు.

ఖానాపురం: ఈనెల 28న వేపచెట్టుతండ, భద్రుతండ, నాజీతండ, కొడ్తిమాటుతండ, 29న బోటిమీది తండ, కీర్యతండ, మంగళవారిపేట, దబ్బీర్‌పేట, 30న చిలుకమ్మనగర్, చిలుకమ్మతండ, బండమీది మామిడితండ, అయోధ్యనగర్, 2న మనుబోతుల గడ్డ, రంగాపురం, కొత్తూరు, రాగంపేట, 3న అశోక్ నగర్, బుధరావుపేట, 4న ఖానాపురం, ధర్మరావుపేటలో గ్రామాల్లో సభలు నిర్వహిస్తామని ఎంపీడీఓ సుమణవాణి తెలిపారు.

గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నర్సంపేట: గీత కార్మికులకు బకాయి ఉన్న ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌజ్‌లో జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకట్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి రమేశ్ హాజరై మాట్లాడారు. ఐదు నెలలుగా ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన, గాయపడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం లేదన్నారు. సేఫ్టీ మోకులు అందిస్తామని గత ప్రభుత్వం వాగ్దానం చేసి అమలు చేయలేదని చెప్పారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారం కోసం కల్లు, గీత కార్పొరేషన్‌కు చైర్మన్‌ను, పూర్తి స్థాయి కమిటీని నియమించడంతోపాటు రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

సాంఘిక బహిష్కరణ నిందితులపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన గీత కార్మికుడు నరేశ్‌ను సాంఘిక బహిష్కరణకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రమేశ్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుకు సంబంధించిన డబ్బులు చెల్లించలేదని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వేధించి బహిష్కరించారని చెప్పారు. నరేశ్‌కు కిరాణ దుకాణాల్లో సరుకులు ఇవ్వొద్దని, అతనితో గ్రామస్తులు మాట్లాడితే జరిమానా విధిస్తామని కట్టడి చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం సమగ్ర విచారణ చేయించాలని బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు గంప రాజేశ్వర్, రడం శ్రీనివాస్, జూలూరి హరిప్రసాద్, దొంతి సంతోశ్, బొడిగే మల్లేషం, పంజాల వెంకట్, జునూరి నరేశ్, కళ్లెపు వెంకట్, గండి యాదగిరి, నాంపల్లి వెంకట్, తడుక కొమురయ్య, దూపటి కుమార్, గుండెబోయిన రమేశ్, మండ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్ గౌడ్

‘జీఓ నంబర్ 46తో తీవ్ర అన్యాయం’

రాయపర్తి: జీఓ నంబర్ 46తో కానిస్టేబుల్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బక్క జడ్సన్ తెలిపారు. బాధితులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ ఉద్యోగం రాకపోవడంతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన హరిప్రసాద్ కుటుంబాన్ని జీఓ నంబర్ 46 బాధితులతో కలిసి మంగళవారం ఆయన పరామర్శించారు. అనంతరం జడ్సన్ మాట్లాడారు. జీఓ నంబర్ 46 వల్ల అత్యధిక మార్కులు వచ్చిన అభ్యర్థులు సైతం ఉద్యోగాలు కోల్పోయారని ఆందోళన వెలిబుచ్చారు. ఆ బాధతోనే హరిప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నామని చెప్పారు. సదరు జీఓ కారణంగా కానిస్టేబుల్ ఉద్యోగాలు రాక ఇప్పటివరకు ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువత సదరు జీఓ వల్ల నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతను తీవ్ర వేదనకు గురి చేసిన ఆ జీఓను రద్దు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని, నిబంధనల ప్రకారమే నియామకాలు జరిపేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని గవర్నర్‌ను కోరారు. కార్యక్రమంలో అభ్యర్థులు నవీన్ పట్నాయక్, తుల రవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బక్క జడ్సన్

సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్‌ఎంలు

నర్సంపేట: నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో పని చేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను, యూపీహెచ్‌సీ ఎన్‌ఎంలను, ఐసి ఎన్‌ఎంలను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు నర్సంపేట డివిజన్ సెకండ్ ఏఎన్‌ఎంలు సుజాత, చంద్రకళ, రజిత, కవిత మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఎన్‌ఎంలు మాట్లాడారు. నోటిఫికేషన్ రద్దు చేసి రెగ్యులర్ చేయాలని, పీఆర్‌సీ బకాయిలు విడుదల చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్‌ను రూ.10 లక్షలకు పెంచాలని, మృతి చెందితే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించడంతోపాటు పరీక్ష రాయడానికి అవకాశం లేని 53 ఏళ్లపైబడ్డ వారికి రిటైర్‌మెంట్ సమయంలో రూ.5 లక్షల లైఫ్‌టైం గ్రాట్యూటీ అందించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.

మంత్రి, ఎమ్మెల్యేలను కలిసిన ‘చాంబర్’ ప్రతినిధులు

వరంగల్ : వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఛాంబర్ మాజీ అధ్యక్షుడు పెంటయ్య, మాజీ ఉపాధ్యక్షుడు గోపాల్‌రావు, మాజీ ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు యం.చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి వేదప్రకాశ్, సాగర్ల శ్రీనివాస్, అల్లె సంపత్, కైలాస హరినాథ్, యస్.రాజేశ్వరరావు, జి.శ్రీనివాస్, వెల్ది చక్రధర్, కె.సంపత్, ఎస్.ఓంకారేశ్వర్, పి.మల్లారెడ్డి, కె.నాగభూషణం, జి.సత్యనారాయణ, కె.శ్రీధర్, జి.సుదర్శన్‌రెడ్డి, పి.హరిబాబు, బి.సత్యనారాయణ, పి.విశ్వప్రసాద్, యస్.మల్లేశం, వెల్ది సాంబయ్య, రోషన్, యం.అలీ, రాజేందర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నాగరాజుతో రవీందర్‌రెడ్డి, తదితరులు

కాంగ్రెస్ నుంచి ఎంపీ టికెట్ ఆశిస్తున్నా..

● పర్వతగిరి జెడ్పీటీసీ బానోత్ సింగ్ లాల్

మహబూబాబాద్ రూరల్ : కాంగ్రెస్ పార్టీ నుంచి మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి అభ్యర్థిగా టికెట్ ఆశిస్తున్నానని వరంగల్ రూరల్ జిల్లా పరిధిలోని పర్వతగిరి జెడ్పీటీసీ, మాజీ డిప్యూటీ తహసీల్దార్ బానోత్ సింగ్ లాల్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌ఆర్ ఫంక్షన్ హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో తాను జన్మించినట్లు, పెద్దగూడూరు మండల కేంద్రంలో విద్యాభ్యాసం కొనసాగించినట్లు, ప్రభుత్వ ఉద్యోగం రావడంతో హనుమకొండలో స్థిరపడినట్లు తెలిపారు. సుమారు 20 ఏళ్లుగా తమ కుటుంబం ప్రజాసేవలో ఉంటోందని చెప్పారు. నాటి టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావాలంటూ యువతకు ఇచ్చిన పిలుపు మేరకు తాను స్పందించి బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, అధిష్ఠానం తనకు ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ప్రజాసేవ కోసమే తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రజలు తనను ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మహబూబాబాద్ ఎంపీగా టికెట్ ఇచ్చి అవకాశం కల్పిస్తే ప్రజలు మెచ్చిన, నచ్చిన నాయకుడిగా పాలన అందిస్తామని తెలిపారు. తన భార్య కల్పన స్వస్థలం గూడూరు మండలమేనని, అక్కడ గతంలో సర్పంచ్‌గా పోటీ చేశారని తెలిపారు. ఆమె జీడబ్ల్యూఎంసీ పరిధిలో కార్పొరేటర్‌గా పని చేశారని చెప్పారు. ఇద్దరిలో ఎవరికీ ఎంపీ టికెట్ ఇచ్చినా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి వచ్చి జెడ్పీటీసీ అయ్యానని తెలిపారు. సమావేశంలో గుండా మధురెడ్డి, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బానోత్ సింగ్ లాల్

పోరాటాలతోనే సమసమాజ నిర్మాణం



చెన్నారావుపేట:జెండా ఆవిష్కరిస్తున్న అనంతరెడ్డి



రాయపర్తి : ర్యాలీ తీస్తున్న శ్రేణులు



నర్సంపేట : ప్రదర్శనలో మాట్లాడుతున్న రమేశ్

నర్సంపేట: ఐక్యపోరాటాల ద్వారానే దోపిడీ లేని సమసమాజ నిర్మాణం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ స్పష్టం చేశారు. ఆ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సీపీఐ కాలనీలో జెండాను మంగళవారం ఆయన ఎగరేశారు. అనంతరం అంబేడ్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి దేశ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్నట్లు తెలిపారు. అనేక కార్మిక చట్టాలను సాధించుకున్నట్లు చెప్పారు. భూపోరాటాలతో దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచామని, లక్షలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు సాధించి పక్కాగృహాలు కట్టించిన చరిత్ర పార్టీకే దక్కుతుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు పార్టీ శ్రేణులు, ప్రజలు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేశ్, జిల్లా సమితి సభ్యులు గడ్డం యాకయ్య, మియాపురం గోవర్ధన్, నాయకులు గడ్డం నాగరాజు, యాకుబ్, పిట్టల సతీశ్, కమ్మల సోములు, బాదరబోయిన యాదగిరి, పాలక కవిత, మంజుల, అరుణ, పద్మ, కుంటి ఉపేంద్ర పాల్గొన్నారు.

వర్ధన్నపేట: మండల కేంద్రంలో సీపీఐ జెండాను ఆ పార్టీ మండల కార్యదర్శి ఆరెల్లి రవి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర పోరాటంలో పార్టీ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. బ్రిటిష్ పాలనలో అణచివేతకు గురైన పేదల కోసం జరిగిన పోరాటంలో 4500 మంది నాయకులు, కార్యకర్తలు అమరులైనట్లు తెలిపారు. ప్రజలను చైతన్యవంతం చేసి తెలంగాణలో నిజాం నవాబులను, దొరలను, భూస్వాములను ఎదిరించి పోరాడిన చరిత్ర ఉందన్నారు. సమావేశంలో మండల సహాయ కార్యదర్శి కడమంచి చిన్న యాదగిరి, నాయకులు కొండేటి రామకృష్ణ, అహమ్మద్, భిక్షపతి, సాయిలు, గొడిశాల బిక్షపతి, భూక్య అంజయ్య, ఎలుమకంటి సుజాత, భూక్య లక్ష్మి, బాస్కర్, అనిల్, బాలరాజు, ఎల్లయ్య, సోమయ్య, జలగం బిక్షపతి, మోహన్, వేణు, శ్రీనివాస్, భుజంగం, రవి, సుమన్, రవి, సంపత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకుడు మునీశ్వర్ మాట్లాడారు. సమావేశంలో నాయకులు కూతురు దామోదర్‌రెడ్డి, గట్ల కృష్ణయ్య, ముదురు కట్టయ్య, సాంబయ్య, కుమారస్వామి, రాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట : జెండా ఆవిష్కరిస్తున్న ఆరెల్లి రవి

రాయపర్తి: మండలంలోని రాయపర్తి, తిర్మలాయపల్లి, కేశవాపురం, గట్టికల్ గ్రామాల్లో సీపీఐ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ జెండాలను ఆవిష్కరించడంతోపాటు ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల కార్యదర్శి గాజు యాకయ్య, నాయకులు బొట్ల శ్రీనివాస్, రామకృష్ణ, యాదమ్మ, రోజ, కొండ్ర లక్ష్మణ్, సాయిలు, మహేందర్, బండి ఉప్పలయ్య, బొమ్మెర ఎల్లాగౌడ్, ఐత యాకయ్య, ఐత మారయ్య, పాపిడికాయల యాకయ్య, జలగం రవి, తాటికాయల ఎల్లయ్య, ఐత రాములు, మూనావత్ వీరన్న, ఐత అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి స్వాగతం



వర్ధన్నపేట: వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు స్వాగతం పలికారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి వరంగల్‌కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష కార్యక్రమానికి మంగళవారం వెళ్తుండగా వర్ధన్నపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కాసేపు ఆగారు. ఈ క్రమంలో ఆయనకు ఎమ్మెల్యే నాగరాజు ఘన స్వాగతం పలికి పూలబొకె అందజేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు బక్క జడ్సన్, బోయినపెల్లి దేవేందర్‌రావు, రాయపురం సాంబయ్య తదితరులు ఉన్నారు.

5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

దుగ్గొండి: మండలంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశం కోసం అర్హుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రజిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న బాలికలు అర్హులని, జనవరి 6లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అర్హులైన పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

‘పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టొద్దు’

చెన్నారావుపేట: చెన్నారావుపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్, ఇతర నిర్మాణాలు చేపట్టొద్దని కోరుతూ సీఈఓ రవికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, సీపీఎం మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, విజేందర్, నాని మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం గోపాల్‌నాయక్, అనంత్‌రెడ్డి, విజేందర్, నాని మాట్లాడారు. సంఘం నిధులు దుర్వినియోగం కాకుండా బ్యాంకులో డిపాజిట్ చేయ్యాలని, రైతుల సంక్షేమానికి కేటాయించాలని కోరారు.

పల్లెల్లో పొగమంచు



చెన్నారావుపేట : పొగమంచు



సంగెం : మండల కేంద్రంలో..

సంగెం/చెన్నారావుపేట: పల్లెల్లో పొగమంచు కప్పుకుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటలు దాటినా మంచు వీడలేదు. వాహనదారులు హెడ్‌లైట్లు వేసుకుని ప్రయాణించారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో పలువురు ఇబ్బందులు పడ్డారు.